తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
10 ఆగస్ట్ 2026





## బోనాల సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

### ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ఆగస్టు 9 (జనం సాక్షి) :** బోనాల పండుగ సందర్భంగా ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో కలిసి మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు అమ్మవారి దేవాలయాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు టంగుటూరి నాగరాజు, పోచబోయిన జగదీశ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## రూ.54 కోట్ల మెఫడ్రోన్ పట్టివేత

వార్త మెయిన్‌లో..

# సెలవు రోజున శ్రీ చైతన్య తరగతులు

### ప్రత్యేక తరగతుల పేరుతో పదవ తరగతి విద్యార్థులకు బోధన

### ఒత్తిడికి గురి అవుతున్న విద్యార్థులు

### తెలంగాణ సేన విద్యార్థి విభాగం అధ్యక్షులు దీపక్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 9 (జనం సాక్షి):** ప్రైవేట్ పాఠశాలలు కొన్ని విద్యాశాఖ నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తాయి. అందులో శ్రీ చైతన్య పాఠశాల ఒకటి.. సెలవు రోజున విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తుంది. ఈ విషయమై తెలంగాణ సేన విద్యార్థి విభాగం యాజమాన్యాన్ని నిలదీయడంతో సెలవుల్లో కూడా శ్రీ చైతన్య పాఠశాల తరగతులు నిర్వహిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల పేరుతో ఆదివారం రోజున తరగతులు నిర్వహిస్తుంది. ఈ విషయమై తెలంగాణ సేన విద్యార్థి విభాగం అధ్యక్షుడు దీపక్ రెడ్డి యాజమాన్యాన్ని నిలదీశారు. విద్యార్థులకు విశ్రాంతి లేకుండా రోజుల తరబడి గంటలకు విద్యా బోధన చేస్తే వారు మానసికంగా ఆందోళన గురి




అవుతారని శ్రీ చైతన్య యాజమాన్యంపై మండిపడ్డారు. ర్యాంకుల పేరుతో విద్యార్థుల ప్రశాంతతకు భంగం కలిగించుకుంటా వారిని ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలలు సెలవుల రోజున విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తే జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారి పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముందే ప్రైవేట్ పాఠశాలల్లో సరియైన ఆట స్థలాలు మౌలిక సదుపాయాలు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నారని విద్యాశాఖ అధికారులకు తెలిసిన మామూళ్ల మత్తులో మునిగిపోయి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉన్న వారు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటికైనా సెలవుల రోజున ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వారి అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



## అక్రమాల ముద్ర.. ఆపరేటర్లకు వేటు భయం

మెయిన్‌లో..

## గాంధీనగర్‌లో వైభవంగా కట్టమైసమ్మ జాతర ఉత్సవాలు



**తాండూరు అగస్టు 9(జనంసాక్షి)** పట్టణంలోని గాంధీనగర్ వార్డు నంబర్ 20లో కట్టమైసమ్మ తల్లి దేవాలయ జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్ నవీన్ సంతోష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి కట్టమైసమ్మ తల్లిని దర్శించుకున్నారు. గాంధీనగర్ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రస్తుత కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు హాజరై జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు.

అలాగే మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలరెడ్డి , సీనియర్ నాయకులు సంపత్ , శంకర్ యాదవ్ , బీసీ సంఘం కన్వీనర్ రాజ్‌కుమార్ తదితర నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు కలిసి ఈ జాతర ఉత్సవాల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తుల సందడితో గాంధీనగర్ కట్టమైసమ్మ ఆలయ పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## అపర సంజీవనీగా 108 సేవలు

### ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది చిత్రం రవి

### కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య యత్నం

### ఉప్పర పల్లి గ్రామంలో ఘటన

**శామీర్‌పేట్, ఆగష్టు 9(జనంసాక్షి )** శామీర్ పేట మండలంలోని ఉప్పర పల్లి గ్రామానికీ చెందిన బొంత కృష్ణ( 50 ) అనే వ్యక్తి కుటుంబ కలహాలతో ఆదివారం రోజు ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడినట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే ఉప్పర పల్లి గ్రామానికీ చెందిన బొంత కృష్ణ అనే వ్యక్తి ఈ రోజు ఉదయం కుటుంబ కలహాలతో ఇంటి నుండి బయటకు వెళ్లి ఊరు బయట ఉన్న చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మ హత్య యత్నం చేసిన విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. ఊరు బయట అటుగా వెళ్తున్న ఊరు వాళ్ళు చూసి వెంటనే ఉరి తాడును తొలగించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించి,108 కాల్ చేశారు,108 కాల్ రావడంతో శామీర్ పేట అంబులెన్స్ సిబ్బంది మరొక ఎమర్జెన్సీ లో ఉండడంతో వెంటనే కీసర అంబులెన్స్ కి సమాచారం అందించారు, సమాచారం అందుకున్న కీసర 108 సిబ్బంది చిత్రం రవి పైలట్ అఖిల్ వెంటనే హుటాహుటిన తక్కువ సమయంలో సంఘటన స్థలాన్ని చేరుకుని కృష్ణ ను అంబులెన్స్ లోకి తీసుకొని అత్యవసర వైద్య నిపుణుడు చిత్రం రవి వెంటనే అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించి, చూసి తీవ్రంగా శ్వాస సమస్యతో మరియు నోటిలో ద్రవాలు అడ్డుగా ఉండడంతో శ్వాస మార్గానికి అడ్డంకులు ఏర్పడి స్పృహ కోల్పోయి విగత జీవిగా చలనం లేకుండా ఉన్నట్లు నిర్ధారించుకొని, అంబులెన్స్ లోనే అత్యవసర వైద్యం అందించి ఈ.ఆర్.సి.పి (ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ ఫిజిసియన్ ) సూచనలు సక్రమంగా పాటిస్తూ,నాడి వేగం పడిపోకుండా ఉండడానికి మరియు హృదయ స్పందన రేటు తగ్గకుండా (పడిపోకుండా) ఉండడానికి ఆట్రోపిన్ ఇంజెక్షన్లు ఇచ్చి,శ్వాస మార్గానికి అడ్డుగా ఉన్న ద్రవాలను వాక్యూమ్ పరికరంతో సక్షన్ చేస్తూ శ్వాస మార్గానికి అడ్డంకులను తొలగిస్తూ, శ్వాస వేగం పడిపోకుండా ఉండడానికి ఆక్సిజన్ సరఫరా చేస్తూ, నాడి వేగం పెరగడానికి గ్లూకోస్ ద్రవాలు ఎక్కిస్తూ అంబులెన్స్ లోనే అత్యవసర వైద్యం అందించి,హాస్పిటల్ కి తరలించే వరకు ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది చిత్రం రవి పైలట్ అఖిల్ కు కృష్ణ కుటుంబ సభ్యులు చేతులెత్తి నమస్కరించి కృతజ్ఞతలు తెలిపారు,మీరు చేసిన సేవకు మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేము అని వారు కీసర 108 సిబ్బంది సేవలను కొనియాడారు.



## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ



**నిజాంపేట్, ఆగస్టు 9 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా మల్లంపేట్, మహేశ్వరం, బౌరంపేట్, గండిమైసమ్మ, డి.పోచంపల్లి, సారేగూడెం, శంభీపూర్, పలు ప్రాంతాల్లో అమ్మవారి ఆలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు., ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు సిరిసంపదలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. మహిళలు బోనాలు సమర్పించడం భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఈ ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతాయన్నారు. బోనాలు తెలంగాణ సంస్కృతిలో ఒక విశిష్టమైన సంప్రదాయమని, స్థానిక నాయకులు, ప్రజలు మరియు భక్తులతో కలిసి ఈ ఉత్సవాల్లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు బండారి మహేందర్ యాదవ్, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ రాజేందర్ రెడ్డికి సన్మానం



**కేశంపేట, ఆగస్టు 9 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన బండెల రాజేందర్ రెడ్డిని తొమ్మిది రేకుల గ్రామ సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి సన్మానించారు. రాజేందర్ రెడ్డి తొమ్మిది రేకుల, లింగంధన గ్రామాల రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కవితా కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉప సర్పంచ్ నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు పోగుల నర్సింలు, ప్రేమలత యాదయ్య, సంతోష శివయ్య, నాయకులు గుత్తి శేఖర్, నాగిళ్ల భాస్కర్, భీమ్ రెడ్డి సుధాకర్ రెడ్డి, ఆలూరు శ్రీనివాసరెడ్డి, సుజీవన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వినయ్ పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ బతుకులకు 'స్కై' తోడు





**ముషీరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై ఆకలితో ఉన్న అనాథులు, నిరాశ్రయులు, సంచారజాతుల కుటుంబాలకు స్కై ఫౌండేషన్ తమవంతు చేయూతనిస్తోంది. ఆకలి తీర్చడంతో పాటు వివిధ సందర్భంగా దుస్తులు, అనారోగ్యంగా ఉన్నవారికి మందులు పంపిణీ చేస్తోంది. అందులో భాగంగా ఆదివారం 306వ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆహార ప్యాకెట్లు అందజేసి, ఎల్లవేళలా స్కై ఫౌండేషన్ అన్నం పెట్టేందుకు సిద్ధంగా ఉందని వారికి భరోసా ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, కుషాల్, అగస్త్య, రణధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల వేడుకలకు ముందుకొచ్చిన ముప్పా రామారావు

### నిర్వాహణకు రూ.65 వేల విరాళం అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు వజ్రేష్ యాదవ్, హరివర్ధన్ రెడ్డి



**కీసర ఆగస్టు 9 (జనంసాక్షి) :** బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ముప్పా రామారావు ఆకాంక్షించారు. దమ్మాయిగూడ డివిజన్‌లో ఘనంగా జరుగుతున్న బోనాల ఉత్సవాల్లో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ముప్పా రామారావు రెండు పోచమ్మ తల్లి ఆలయాలకు మొత్తం రూ.65 వేల విరాళం అందజేసి ఉత్సవాలకు చేయూతనిచ్చారు. ఆదివారం దమ్మాయిగూడ డివిజన్‌లోని వివిధ కాలనీల్లో బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి స్థానిక ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.



**బోనాల వేడుకలకు ముప్పా రామారావు చేయూత**

అదేసమయంలో దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు సిద్ధార్థనగర్ కాలనీలోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం దేవాలయ కమిటీకి రూ.15 వేల విరాళాన్ని అందజేశారు. అనంతరం ఎస్ఎస్ఈఐపీఈ కాలనీలోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించి ఉత్సవాల నిర్వహణకు రూ.50 వేలను విరాళం అందించారు. ఈ సందర్భంగా ముప్పా రామారావు మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బోనాల వేడుకలు



**అమీర్‌పేట్ (జనంసాక్షి) :** ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని శ్రీ శ్రీ శ్రీ పబ్బ అంజనేయ స్వామి, నల్ల పోచమ్మ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కె. భూపాల్‌రెడ్డి (అధ్యక్షుడు), బి. శివశంకర్, ఏ. శ్రీనివాస్ (ఉపాధ్యక్షులు), జి. రాజు, ఆర్.సి. పటేల్, బి. రాజు, మోహన్, రాజేష్, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు



**కొడంగల్, ఆగస్టు 09 (జనంసాక్షి):** కొడంగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి శంకర్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకర్ నాయక్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నయీం, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యా నాయక్, యువ నాయకులు పాండు నాయక్, బాపల్లి సంతోష్, సామ్య నాయక్, శివ తదితరులు పాల్గొన్నారు

## బోనాల చివరి రోజు బాల్కంపేట ఎల్లమ్మ సన్నిధిలో ప్రముఖుల సందడి

### కిలోమీటర్ మేర భక్తుల క్యూ.. పోలీసుల పకడ్బందీ బందోబస్తు

### కిషన్‌రెడ్డి, కేటీఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ల ప్రత్యేక పూజలు



**అమీర్‌పేట్ (జనంసాక్షి) :** ఆషాఢ మాసం బోనాల చివరి రోజు బాల్కంపేట శ్రీ ఎల్లమ్మ అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, తలసాని సాయి యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ వినోద్‌రెడ్డి, చైర్మన్ కొత్తపల్లి సాయిబాబాగౌడ్, ప్రధాన అర్చకులు అనిల్ వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కేటీఆర్ దర్శనం సందర్భంగా భక్తులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపారు. బోనాల సందర్భంగా ఆలయం వద్ద భక్తుల రద్దీ భారీగా పెరగడంతో క్యూలైన్లు కిలోమీటర్ మేరకు ఏర్పడ్డాయి. ప్రముఖుల పర్యటనతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు సుధీర్‌రెడ్డి, మధుసూదన్, సిబ్బంది పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ శేషకుమారి, సంతోష్‌కుమార్, హరిసింగ్ జాదవ్, కట్ట బలరాం నర్సింహ, బల్వీందర్‌సింగ్, దర్శన్‌సింగ్, ఉత్తమ్‌సింగ్, కాసాని ప్రకాష్‌గౌడ్, బలరాం తదితరులు పాల్గొన్నారు

# బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న కొలన్ హన్మంత్ రెడ్డి



**నిజాంపేట్, ఆగస్టు 9 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ అని ప్రాంతాలలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని బాచుపల్లి, నిజాంపేట్ 2 బిహెచ్ కె , బండారి లేఔట్, మల్లంపేట్ ప్రాంతాల్లోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ, ఆలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, నియోజకవర్గంలో శాంతి, అభివృద్ధి, సౌభ్రాతృత్వం మరింతగా వెల్లివిరియాలని కోరుకున్నట్లు కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మేకల శ్రీనివాసులు అకారణంగా కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోండి

## సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శి మైపాల్




**మోమిన్ పేట ఆగస్టు 9( జనం సాక్షి) :** బూరుగుపల్లి గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ పై భూ తగాదాల విషయంలో అకారణంగా కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకొని ,వారిని విధులనుండి, నుండి తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్ డిమాండ్ చేశారు.. ఆదివారం మోమిన్ పేట పోలీస్ స్టేషన్ లో బూరుగుపల్లి గ్రామానికి చెందిన మేకలశ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ, బూరుగుపల్లి గ్రామ శివారులో ఆంధ్ర ప్రాంతానికి చెందిన కృష్ణంరాజు, అతని కుమారుడు విక్రమ్ రాజు లు, మేకల శ్రీనివాస్ కుటుంబ సభ్యుల మధ్య భూతగాదాల విషయంలో, పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించి, మేకల శ్రీనివాసును,రిమాండ్ కు తరలించే సమయంలో, మార్గమధ్యలో కొట్టి క్రూరంగా హింసించిన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. మేకల శ్రీనివాస్ పై అకారణంగా దాడి చేసి గాయపరిచిన పోలీసులపై, కృష్ణంరాజు, విక్రమ్ రాజులపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసి, బాధితుని కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, మహేందర్, మాసయ్య, బాబు, కే బాబు, మానయ్య, రైతు సంఘం ఏఐకేఎంఎస్, అంబేద్కర్ యువజన సంఘం, ఏబీపీఎస్, సిఐటియు సంఘాలు పాల్గొన్నారు.



# బోనాల ఉత్సవాలో పాల్గొన్న బొంగునూరి కిషోర్ రెడ్డి

**నిజాంపేట్, ఆగస్టు 9 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజల్లో తెలంగాణ ప్రో ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరు కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోచంపల్లి ,బౌరంపేట్,సూరారం రాజీవ్ గాంధీ నగర్, సాయి బాబా నగర్,సూరారం కాలనీ,బదుర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీ బహదూర్, ఇందిరమ్మ కాలనీ,శ్రీ రామ్ నగర్ కాలనీ గండి మైసమ్మ, పలు ఆలయాల్లో జరిగిన బోనాల కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రీధర్ రెడ్డి,సాధు యాదవ్,శ్రీశైలం యాదవ్, మహేందర్ రెడ్డి,అమర్ పటేల్,పద్మ రావు,కిరణ్,కృష్ణ,మహేష్, టీమ్ బికెఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రన్న కాలనీలో వైభవంగా ఆషాడ బోనాలు పండుగ

**నిజాంపేట్ (జనంసాక్షి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో వైభవంగా ఆషాడ బోనాల కార్యక్రమం నిర్వహించారు ఆదివారం నిర్వహించిన ఇంద్రన్న కాలనీలో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. కాలనీ అంతా పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాడ బోనాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని భక్తుల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రన్న కాలనీ అధ్యక్షులు పాలభిందెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రంగనాయక్, కమిటీ సభ్యులు శ్రీరామ్ రెడ్డి, పి.మల్లేష్, కరుణాకర్ రెడ్డి, గట్టయ్య, నర్సింహా, నాగేష్, కొండలు, మహేష్, వెంకట్ రెడ్డి, కె. మల్లయ్య, శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# భవానీ యోగా సెంటర్‌లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

## 108 సూర్య నమస్కారాలు పూర్తిచేసిన యోగ సాధకులకు ప్రశంసాపత్రాల ప్రదానం

**కాప్రా, ఆగస్టు 9 (జనంసాక్షి ) :** భవానీనగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ భవనంలోని మా భవానీ యోగా సెంటర్ ప్రాంగణంలో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికత, యోగా, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించే పలు కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ రామ్‌కృష్ణ గురూజీ ప్రత్యేక ప్రవచనం అందించారు. గురువు గొప్పతనం, జీవితంలో యోగా ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవన విధానం వంటి అంశాలపై భక్తులకు, యోగా సాధకులకు విలువైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి భవానీనగర్ కాలనీ అధ్యక్షులు శ్రీ కృష్ణారెడ్డి, భవానీనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీ చిరంజీవి జీ, కమిటీ సభ్యులు, మా భవానీ యోగా సెంటర్ వ్యవస్థాపకులుమల్లారెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు. భవానీనగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి, కాలనీ అభివృద్ధికి వారు చేస్తున్న సేవలను అభినందించారు. అనంతరం 2026 జూన్ 21న నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 108 సూర్య నమస్కారాలను విజయవంతంగా పూర్తి చేసిన యోగ సాధకులకు ప్రశంసాపత్రాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. 108 సూర్య నమస్కారాలను పూర్తి చేసిన యోగ సోదరులు, సోదరీమణుల అంకితభావం, క్రమశిక్షణను అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. గురుపౌర్ణమి సందర్భంగా యోగా సాధకులు, భక్తులు గురూజీ ఆశీర్వాదాలను స్వీకరించారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుతుబుల్లాపూర్ సర్కిల్ పరిధిలో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కూన శ్రీశైలం గౌడ్



**నిజాంపేట్ ఆగస్టు 9 (జనంసాక్షి) :** బోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు అమ్మవారి దేవాలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల లో పాల్గొన్నారు. ముఖ్యంగా గణేష్ నగర్ డివిజన్, చింతల్ డివిజన్, రంగారెడ్డి నగర్ డివిజన్, జగద్గిరిగుట్ట డివిజన్, షాపూర్ డివిజన్, రోడా మేస్త్రి నగర్ డివిజన్, సుభాష్ నగర్ డివిజన్, సాయిబాబా నగర్ డివిజన్, సూరారం డివిజన్లో ఉన్నటువంటి శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయం, ముత్యాలమ్మ దేవాలయం, ఎల్లమ్మ దేవాలయం, చిత్తరమ్మ దేవాలయాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఘనమైన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పవిత్ర పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు



**ధారూర్ ఆగస్టు 09 (జనంసాక్షి) :** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లోని అమ్మవారి ఆలయాలను భక్తులు ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా ఆలయాలకు చేరుకుని అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.బోనాల ఊరేగింపులో పోతురాజుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోతురాజులు డప్పుల మోతకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ భక్తులను అలరించారు.యువత,చిన్నారులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది.



## చేవెళ్లలో ఘనంగా ఆషాఢ బోనాల ఉత్సవాలు

**చేవెళ్ల, ఆగస్టు 09 (జనంసాక్షి) :** ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను ఆదివారం చేవెళ్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆయా కాలనీలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని బోనాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. బోనాల ఊరేగింపు సందర్భంగా పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ లు బండారి శైలజా ఆగి రెడ్డి, కల్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బాల్ రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సున్నపు వసంతం, బండారి అగిరెడ్డి, యాదగిరి, కృష్ణారెడ్డి, మల్గారి మల్లా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, అత్తెల్లి అనంత్ రెడ్డి, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మేకల శ్రీనివాస్‌ను మానవత్వం మరచి కొట్టిన మోమిన్ పేట్ ఎస్సై భరత్ భూషణ్ పై చర్యలు తీసుకోవాలి



### కెవిపిఎస్ ప్రజాసంఘాల డిమాండ్

**యాలాల, ఆగస్టు 9 (జనంసాక్షి) :** యాలాల మండల కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ముందు కెవిపిఎస్,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, రాష్ట్ర హోలీయా దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబదాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ ను ఓ బూతగాదా కేసులో ఇరికించి చెప్పపెట్టకుండా అక్రమంగా అరెస్టు చేసి జడ్జి ముందు ప్రవేశపెట్టి జైలుకు తీసుకుపోతు విచక్షణ రహితంగా దాడి చేసినందుకు ఎస్సై భరత్ భూషణ్ పై మరియు భూ అక్రమ దారులు విక్రం రాజు, కృష్ణంరాజు,హెడ్ కానిస్టేబుల్ బలరాం,శంకర్ నాయక్,కానిస్టేబుల్ రవికుమార్,డ్రైవర్ అరుణ్ కుమార్ పైన హత్యాయత్నం మరియు ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ప్రభుత్వనికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సిములు, చంద్రప్ప, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

## అర్కతల గ్రామంలో ఘనంగా మూడు రోజులు కొనసాగుతున్న గోనెమ్మ, ఊరడమ్మ, పోచమ్మ జాతర మహోత్సవం!

**నవాబుపేట్ ఆగస్టు 9 ( జనం సాక్షి) :** నవాబుపేట్ మండల పరిధిలోని అర్కతల గ్రామంలో ఆదివారం సర్పంచి గంజాయి రేణుక రాములు, మండల పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డే రాములు ఆధ్వర్యంలో గోనెమ్మ, పోచమ్మ, ఊరడమ్మ, గ్రామస్తులు అందరూ రంగ రంగా వైభవంగా గ్రామస్తులంతా బోనాలు తయారుచేసి గ్రామమంతా తిరిగి గోనెమ్మ,పోచమ్మ గుడి వద్ద బోనాలు గుడి చుట్టూ ప్రదర్శనలు చేసి అమ్మ వాళ్లకు ఓడి బియ్యం పూజలు చేశారు. అనంతరం మహిళలు నెత్తిన బోనంతో ఊరేగింపుగా డప్పు సప్పులతో పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. పాడి పంటలతో పల్లెలు పచ్చగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమం లో సర్పంచి రేణుక రాములు, ఉపసర్పంచి శివ నీల బాలయ్య, బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి తలారి యాదయ్య,పోలీస్ మల్ రెడ్డి, తలారి దేవయ్య, గంజాయి దేవయ్య, మండల యూత్ అధ్యక్షులు తలారి శేఖర్, మాజీ ఉపసర్పంచి సంగారెడ్డి, రాములు, గోపాల్, జనార్ధన్, వడ్డే నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల వేడుకలు .. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు



**రాజేంద్రనగర్,ఆగస్టు9 (జనంసాక్షి) :** మణికొండ, నెక్నాంపూర్ పరిధిలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర కాలనీ నెక్నాంపూర్ డివిజన్‌లోని మైసమ్మ ఆలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, నెక్నాంపూర్ డివిజన్ అధ్యక్షులు జితేందర్, నాయకులు కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, రాజు, రవికాంత్, నరేందర్, శ్రీనివాస్, వేణు, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎలమంద రెడ్డి తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. బోనాల సందర్భంగా మణికొండ, నెక్నాంపూర్ డివిజన్లలోని పలు శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయాలను మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ రెడ్డి, శైలజ, మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి. శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్ తదితరులు సందర్శించి





ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హైదర్షాకోట్ గ్రామంలో బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని బోడ్రాయి, వివిధ అమ్మవారి దేవాలయాలను భక్తులు సందర్శించి బోనాలు, తొట్టెలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ

**అంబర్పేట్, ఆగస్టు 9( జనం సాక్షి) :** బోనాల పండుగ అనేది తెలంగాణ రాష్ట్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగలలో ఒకటి, ప్రధానంగా మహంకాళి అమ్మవారికి అర్పణ నిర్వహిస్తారు. బోనం అంటే మహిళలు తలపై ఎత్తుకునే మట్టి పాత్రలో ఉన్న అన్నం అని అర్థం, బోనం అంటే భోజనం. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పండుగలలో బోనాలు కూడా ఒకటి. అంబర్పేట్ లోని సిపిఎల్ లో వెలసిన విజయదుర్గ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఈ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కంటి అధ్యక్షులు బి యాదగిరి కార్యదర్శి విజయ్ కుమార్ కోశాధికారి రాజేశ్వర్ కార్యనిర్వహక కార్యదర్శి తూముకుంట రాజు మెంబర్లు జక్కయ్య తదితరులు పాల్గొన్నారు. సూర్యోదయంతో అమ్మవారికి తొలి బోనం చెల్లించిన కార్యవర్గ సభ్యులు.



## ఎలిమినేడులో ఘనంగా మహంకాళి బోనాలు

**యాచారం, ఆగస్టు 9 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఆదివారం మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఊరదేవతకు భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. డప్పు దరువుల నడుమ శివసత్తుల పూనకాలు, పోతురాజుల ఆటలు, విన్యాసాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మంద యాదమ్మ, ఉప సర్పంచ్ మంచిరెడ్డి ప్రతాపరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో చల్లగా ఉండాలని కోరారు. సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాల నడుమ సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు, పెద్ద కురుమ సెల్, ఓజీ కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, వార్డు సభ్యులు పట్నం భాష, ఉప్పరి నరసింహ, మేడ్చల్ రాంరెడ్డి, మంద సురేష్, పట్నం బీరప్ప, మంద కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు

**చేవెళ్ల, ఆగస్టు 09 (జనంసాక్షి)** చేవెళ్లలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాల్గారి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి యువ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. 1960 ఆగస్టు 9న ప్రారంభమైన ఇండియన్ యూత్ కాంగ్రెస్ దేశ యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో, నూతన నాయకత్వాన్ని తీర్చిదిద్దడంలో చారిత్రక పాత్ర పోషించిందని అన్నారు. యువత ప్రజాసేవలో ముందుండాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, మాజీ యూత్ ప్రెసిడెంట్, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్గారి జనార్దన్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు బుయాని శ్రీనివాస్ గౌడ్, పడాల ప్రభాకర్, రావేందర్ రెడ్డి, పాండు యాదవ్, రాఘవేందర్, సాయి రెడ్డి, నరేందర్ గౌడ్,



శంకర్, మోహన్ రెడ్డి, లియాకత్, చాన్, హరీష్, మహేందర్, ఎం.శివకుమార్ రెడ్డి, హరిచరణ్ రెడ్డి, మీడియా కో-ఆర్డినేటర్ మహేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామ్ రెడ్డి, హరీష్, మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పి.ప్రశాంత్ రెడ్డి, సింగప్పగూడ యూత్ ప్రెసిడెంట్ జాఫర్, నవీన్ గౌడ్‌తో పాటు మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ జిల్లా అధ్యక్షుడు యు రమేష్‌కు ఘన సన్మానం

## పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

### బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్

**తాండూరు ఆగస్టు 9( జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన యు రమేష్ కుమార్ ను యాలాల మండల బీజేపీ అధ్యక్షుడు శివకుమార్, పలువురు బిజెపి కార్యకర్తలతో కలిసి ఘనంగా సన్మానించారు. ఆదివారం తాండూరు పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లిన బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్ పలువురు కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ ను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు కూడా సముచిత స్థానం ఉంటుందని గుర్తు చేశారు. రమేష్ కుమార్ పార్టీ కోసం చేసిన ప్రతిఫలం నేడు లభించిందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికవ్వడం యువతలో మరింత జోష్ నింపిందన్నారు. రానున్న ఎన్నికల నాటికి బిజెపి పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు నారాయణ రెడ్డి,మాజీ అధ్యక్షుడు యాదగిరి, ఉప సర్పంచలు వెంకటేశం, మద్దూర్ శంకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అరుణ్, ఎం రమేష్ మండలానికి చెందిన బిజెపి కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ యాలాల్ మండల కమిటి అధ్యక్షుడిగా మెట్లి నరేష్ మాదిగ



**యాలాల అగస్టు 9(జనంసాక్షి) :** ఎమ్మార్పీఎస్ యాలాల్ మండల ఇంచార్జి మెట్లి సూర్య ప్రకాష్ మాదిగ ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షతన ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల కమిటి ఎన్నిక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ,హాజరు అయ్యారు. ఎమ్మార్పీఎస్, యాలాల్ మండల కమిటి ఎన్నిక చేశారు. మండల కమిటి అధ్యక్షుడిగా మెట్లి నరేష్ మాదిగ,అధికార ప్రతినిధి ఏర్పుల యాదప్ప మాదిగ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాదిగ,శాంత కుమార్ మాదిగ మాదిగ,ఉప అధ్యక్షుడిలు బి శ్రీనివాస్ మాదిగ, జె శ్రీనివాస్ మాదిగ, కె,సుధాకర్ మాదిగ,కోశాధికారి వి, రాములు మాదిగ, కార్యదర్శిలు ఏం, నర్సింలు మాదిగ, కే, నర్సింలు మాదిగ, ఎం,నర్సింలు మాదిగ, సహాయ కార్యదర్శిలు శ్రీశైలం మాదిగ, కృష్ణ మాదిగ, జి,మల్లేశం మాదిగ, బాలరాజు మాదిగ, నరేందర్ మాదిగ, శ్రావణ్ కుమార్ మాదిగ,గౌరవ సలహాదాలు మెట్లి కృష్ణ మాదిగ, పి,మహేష్ మాదిగ, వెంకట్ మాదిగ నియమించారు. ఈ సమావేశన్నీ ఉద్దేశించి జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, మరియు మాజీ జిల్లా కోడిగంటి మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ ఫలాలు అందుకోవాలి సూచించారు, మాదిగ జాతి అన్ని రంగాల్లో ముందుకు తేవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ 32సం రాలుగా అహర్నిశలు శ్రమిస్తున్నారు జాతి హక్కులు కోసం ఆత్మగౌరం కోసం, శ్రమిస్తున్నారు ఆయన ఉద్యమానికి మద్దతుగా వికారాబాద్ జిల్లా నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు అలాగే సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం నూతన కార్యవర్గానికై నియామక పత్రాన్ని అందించారు అనంతరం కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు మండల వ్యాప్తంగా అన్ని వర్గాలకు అండగా ఉండాలని కమిటి సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరేష్ మాదిగ, వివిధ గ్రామస్తులు కార్తీక్ మాదిగ, చిన్న మాదిగ, శాంత కుమార్ మాదిగ,నర్సింలు మాదిగ, శ్రీనివాస్ మాదిగ, విక్రమ్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, ఎల్లేశం మాదిగ, మెట్లి నర్సింలు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన జూకల్ గ్రామ ఆడపడుచులు



**మొయినాబాద(జనంసాక్షి) :** శంషాబాద్ల జూకల్ గ్రామంలో గ్రామ పెద్దలు, సర్పంచ్ ఆధ్వర్యంలో ఆడపడుచులు పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించారు. ఆషాఢ బోనాల పండుగను పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అమ్మవారికి మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఉత్సవాల్లో చిన్నారులు సంప్రదాయ వేషధారణలో ఆకట్టుకోగా.. పోతురాజుల నృత్యాలు భక్తులను అలరించాయి. డప్పు చప్పుళ్లు మేళతాళాల మధ్య గ్రామస్తులు భక్తులను స్వాగతించారు. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి గ్రామ ప్రజల సుఖసంతోషాలు, సమృద్ధి కోసం అమ్మవారిని ప్రార్థించారు. ఉత్సవాల్లో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.



# బోనాలతో భక్తుల బారులు

## అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**అల్వాల్, ఆగస్టు 9 (జనంసాక్షి):** బోనాల పండుగ సందర్భంగా అల్వాల్ పరిసరాలు ఆదివారం ఆధ్యాత్మిక సందడితో కళకళలాడాయి. అమ్మవారి ఆలయాలకు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో బోనాలతో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలు సమర్పించి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఓల్డ్ అల్వాల్‌లోని పోచమ్మ ఆలయానికి ఉదయం నుంచే మహిళా భక్తులు భారీగా తరలివచ్చారు. బోనాలతో వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. మచ్చబొల్లారం పరిధిలోని పలు అమ్మవారి ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ కొనసాగింది. లోతుకుంటలోని ముత్యాలమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. పలు ఆలయాల వద్ద భక్తుల రద్దీ నెలకొంది. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.





# కులాంతర వివాహం చేసుకున్న జంటకు రక్షణ కల్పించాలి

## కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య


**యాలాల ఆగస్టు 9 ( జనం సాక్షి ) :** వికారాబాద్ జిల్లా యాలాల మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన మంతటిమురళి కృష్ణ సామాజిక వర్గం ఎస్సీ (మాదిగ) ఆంధ్రప్రదేశ్ రాష్టం కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన భూమిరెడ్డి భాగ్యశ్రీ తండ్రి శంకర్ రెడ్డి గత కొన్ని రోజుల నుండి మన స్ఫూర్తిగా ప్రేమించుకున్నారు. వీరిద్దరు ఆర్యసమాజం లో పెళ్లి చేసుకున్నారు. వీరికి రక్షణ కల్పించాలి అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో (కెవిపిఎస్) యాలాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. కులాంతరా వివాహం చేసుకున్న జంటకు వారి తల్లి తండ్రులకు ప్రాణ హాని ఉందని వీరికి రక్షణ కల్పించాలని అన్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బిఎస్ఆర్



**తాండూరు అగస్టు 9(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగైన బోనాల మహోత్సవాల సందర్భంగా తాండూరు నియోజకవర్గ పరిధిలోని వివిధ ఆలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఆర్బిఓఎల్ సీఈఓ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాండూరు ప్రాంతంలోని పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తాండూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద ఆలయ అధికారులు కమిటీ సభ్యులు భక్తులు, స్థానిక ప్రజలు శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం పలికారు.

# అద్రాస్‌పల్లిలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు



**శామీర్‌పేట్, ఆగష్టు 9(జనం సాక్షి ) :** అద్రాస్ పల్లిలో ఆదివారం నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి, షామీర్‌పేట్ ఇన్స్పెక్టర్ నర్సింహ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు ఆది అజయ్ కుమార్, పులి ప్రభాకర్ 7వ వార్డు కౌన్సిలర్ మూడవత్ నవీన్, నాయకులు శ్రీనివాస్ గౌడ్ హాజరై గ్రామ దేవత లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజ లందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మల్లేష్, బిక్షపతి, బాలయ్య వెంకటేష్, పరుశు రాములు, దురేష్, శివరాజ్, తదితరులతో పాటు యువ నాయకులు పాల్గొన్నారు.

# నంది వనపర్తిలో వైభవంగా మంకాలమ్మ బోనాలు



**యాచారం, ఆగస్టు 9(జనం సాక్షి )**యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలను పురస్కరించుకుని గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా గ్రామ కుమ్మరుల ఆధ్వర్యంలో అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో తొలి బోనం సమర్పించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. సాంప్రదాయ వస్త్రధారణతో అలంకృతులైన మహిళలు నెత్తిన బోనాలు ధరించి, వేపకొమ్మలతో మంగళహారతులు పాడుతూ ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చారు. డప్పు వాయిద్యాల మార్మోగింపు, పోతురాజుల వీరనృత్యాలు, కొరడా ఝుళిపింపుల విన్యాసాలు ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి ఎలాంటి రోగాలు, కష్టాలు రాకుండా చల్లగా చూడాలని మంకాలమ్మను వేడుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, క్యూ లైన్ల ఏర్పాట్లు చేశారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, తోరణాల అలంకరణలతో నంది వనపర్తి గ్రామం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగిరెడ్డి, మల్లారెడ్డి, కుమ్మరి సంఘం నాయకులు కొండాపురం శ్రీశైలం, కొండాపురం నాగరాజు, కొండాపురం భాస్కర్,జపాల రవి, కొండాపురం వెంకటేష్, జపాల శ్రీనాథ్,తదితరులు పాల్గొన్నారు.